వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 02 ఆగస్టు 2023

## వైభవంగా కోదండరాముని పౌర్ణమి కళ్యాణం



ఒంటిమిట్ట, ఆగస్టు1, ప్రభాతవార్త:

స్థానిక కోదండ రామాలయంలో మంగళవారం సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వ హించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. ఆందులో భాగంగా మంగళవారం ఆధిక శ్రావణ మాసం పౌర్ణమి కావడంతో కల్యాణం నిర్వహించారు. వేకువ జామునే ఆర్చకులు శ్రావన్ కుమార్, పవన్‌కుమార్‌లు మూల విరాట్‌లకు ఆభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉత్స వ మూర్తులను ప్రత్యేకంగా ఆలంకరించి కల్యాణ వేదిక పై ఆశీనులను చేశారు. ఆర్చకులు వేద మంత్రోచ్చారణ మద్య కల్యాణ తంతును ప్రారంభించారు. సరిగ్గా 10.30 నిమిషాలకు ఉత్స మూర్తులపై జిలకరా బెల్లం ఆమర్చారు. తరువాత మాంగల్యాదారణ గావించారు.ఆదిక శ్రావణ మాసం పౌర్ణమి కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆదికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు చంద్రబాబు కడప జిల్లా పర్యటన



కడప, ఆగస్టు 1 ప్రభాతవార్త :

రాయలసీమ ప్రాజెక్టుల సందర్భనలో భాగంగా తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా కొండాపురం మండలం తిమ్మాపురం క్రాస్ సమీపంలో చంద్రబాబు నాయుడు రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. నేడు చంద్రబాబు నాయుడు పి. అనంతపురం గ్రామ సమీపంలో గండి కోట, చిత్రావతి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాలను పరిశీలిస్తారు. అనంతరం తిమ్మాపురం క్రాస్ సమీపంలో ఏర్పాటు చేసిన శిబిరంలో చాయ చిత్ర ప్రదర్శనను చూసి పాత్రికేయులతో సమావేశం నిర్వహిస్తారు. అక్కడే రైతులు, గండికోట జలాశయం ముంపువాసులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సింహాద్రిపురం మీదుగా పులివెందులకు వెళ్తారు. పులివెందుల పూల అంగళ్ల సెంటర్‌లో సాయంత్రం 3.30 గంటలకు రోడ్డు షో, నిర్వహిస్తారు. అనంతరం 4.00 గంటలకు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బహిరంగ సభ లో పాల్గొంటారు. రోడ్డు మార్గంద్వారా బయలదేరి అనంతపురం జిల్లాలో పర్యటిస్తారు.

# టిడిపి పాలనలోనే సీమకు అన్యాయం

### - ప్రాజెక్టులను అడ్డుకున్న వారే ప్రాజెక్టుల సందర్శనానికి రావడం సిగ్గుచేటు

### - ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి

కడప కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:

మాజీ సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమకు పూర్తిగా అన్యాయం చేశారని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 44వేల క్యూసెక్కుల సామర్థ్యాన్ని ఆనాడు వైఎస్ఆర్ పెంచే క్రమంలో చంద్రబాబునాయుడు అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు ప్రాజెక్టుల సందర్శన యాత్ర పేరుతో రాయలసీమ జిల్లా పర్యటకు ఎలా వస్తారని ప్రశ్నించారు. రాయలసీమ ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పి రావాలన్నారు. మంగళవారం కడప వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో వారు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఏ రోజూ ప్రాజెక్టు గురించి మాట్లాడని వ్యక్తి ఇప్పుడు ప్రాజెక్టుల గురించి చెప్పడం ఏంటని ప్రశ్నించారు. గాలేరు-నగరి, హంద్రీ నివా ప్రాజెక్టులను పదేళ్ల పాలనలో టీడీపీ నిర్లక్ష్యం చేయడం వల్ల నేడు నష్టపోయింది వాస్తవం కాదా అన్నారు. తెలుగు గంగ 1984లో రూపకల్పన చేస్తే సుదీర్ఘ కాలంలో రూ.1700 కోట్లు ఖర్చు చేస్తే 2004-09 మధ్య కాలంలో రూ.2500 కోట్లు వైఎస్ఆర్ ఖర్చు చేశారు. వెలిగొండ, తెలుగు గంగ పనులు పూర్తి చేసి నీళ్లు ఇచ్చిన ఘనత వైఎస్ఆర్‌దే అన్నారు. గాలేరు-నగరి, హంద్రీనివా ప్రాజెక్టుకు ఒక్క పైసా కూడా టీడీపీ హయాంలో ఖర్చు పెట్టలేదని విమర్శించారు. రాయలసీమకు ఉపయోగపడే ప్రాజెక్టులను గాలికి వదిలేసి ద్రోహం చేశారని విమర్శించారు. ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్లే బ్రిజేష్ మిశ్రా ట్రిబ్యునల్‌లో నికర జలాల కేటాయింపులు జరగలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.5600 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద రూ.వెయ్యి కోట్లు ఇచ్చి గండికోట ప్రాజెక్టులో 26 టీఎంసీలు నీటిని నిల్వ




ఉంచారని కొనియాడారు. 17.9 టీఎంసీల నీటిని బ్రహ్మసాగర్‌లో నిల్వ ఉంచారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్, రబీ సీజన్లకు సాగునీరు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కేసీ కెనాల్‌కు ఆగస్టు అయినా నీటి విడుదల చేస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేశారని కీర్తించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 44వేల నుంచి 80వేల క్యూసెక్కుల సామర్థ్యం వరకు పెంచుతున్నట్లు వెల్లడించారు. గుండ్రేవుల, సిద్దేశ్వరం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. గాలేరు-నగరి, హంద్రీనివాలను అనుసంధానం చేస్తామని గంటాపథంగా పేర్కొన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు వైసీపీని విమర్శించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సుధా, కడప మేయర్ సురేష్‌బాబు, సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్, వైకాపా సీనియర్ నాయకుడు అఫ్జల్‌ఖాన్, నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మియా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర బద్వేల్ కోసం కృషి చేయాలి

### 2కే రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

### క్లీన్, గ్రీన్ బద్వేల్, నో ప్లాస్టిక్‌కు కృషి చేయాలి

బద్వేలు అర్బన్, ఆగష్టు 01 ప్రభాతవార్త :

సుస్థిర బద్వేల్, క్లీన్ బద్వేల్, గ్రాన్ బద్వేల్, నో ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు అన్నారు. మంగళవారం ఆర్డీవో ఆకుల వెంకటరమణ, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డితో పాటు ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నుండి సుస్థిర బద్వేల్‌కు కృషి చేయాలని చేపట్టిన 2కే రన్‌ను ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం 2కే రన్ భారీ ర్యాలీ చేపట్టి, ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, బద్వేలు గ్యాలరీ టీమ్‌తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేలు పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అలాగే ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించి ప్లాస్టిక్ రహిత బద్వేల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ విరివిరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా కృషి చేయాలన్నారు. 10 వేల మొక్కలు నాటే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడం వలన కాలుష్యాన్ని నివారించి స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన పచ్చని వాతావరణం ఏర్పడుతుందన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడపవచ్చున్నారు. కావున బద్వేలు ప్రాంత ప్రజలందరు కూడా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాలని, అలాగే ప్లాస్టిక్‌ను




2కే రన్‌లో పాల్గొన్న పలువురు నాయకులు, అధికారులు.

నిషేధించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నాటిన మొక్కలను సంరక్షించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, తహసీల్దారు మాధవరెడ్డి, ఆర్ఐ అమరనాథ్ రెడ్డి, అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకటరమణ, మానవత అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఎస్ఐ వెంకట శేషయ్య, పబ్బతి హాజరత్, బద్వేల్ గ్యాలరీ సయ్యద్ వసీం, రషీద్, లంకమల్ల వివేక్, మున్సిపల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవల్లో జాప్యం వద్దు



భూములును పరిశీలిస్తున్న ఆర్డీవో మురళి

వాల్మీకిపురం, ఆగస్టు 01 ప్రభాతవార్తః

ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి రెవెన్యూసేవలును ప్రజలకు అందించాలని మదనపల్లె ఆర్డీఓ మురళి అన్నారు. సోమవారం మండలంలోని ఓబులం పల్లె సమీపంలో పెట్రోలు బంకు కోసం సేకరించిన వ్యవసాయ భూమికి సంబంధించి కన్వర్షన్ చేసేందుకు సంబంధిత భూములను ఆర్డీఓ మురళి రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానిక తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీచేసి రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ప్రజలకు అందించే రెవెన్యూ సేవల్లో జాప్యం చేయవద్దని నిర్దేశించిన సమయానికి ప్రజలకు, రైతులకు సేవలు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్, సర్వేయర్ శ్రీనివాసులు, ఆర్ఐ బాబ్జి, వీఆర్వోలు రెవెనూ సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



మైదుకూరు ఆగస్టు 1, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు గాంధీనగర్ లో మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, వైసీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల గురించి ప్రజలకు వివరిస్తు లబ్ధిదారులకు బుక్లెట్ అందించారు.5వ వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మునిసిపల్ చైర్మన్ మాచూనూరు చంద్ర. చేపల షరీఫ్, మహబూబ్ బాషా, ఐదవ వార్డ్ ఇన్చార్జి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని సాయిబాలాజి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఉదయ్‌కిరణ్(15) పాఠశాల ముగిసిన తర్వాత రోడ్డు దాటే సందర్భంలో లారీ ఢీకొనడంతో ఉదయ్‌కిరణ్ రక్తపు మడుగులోనే మృతిచెం దాడు. ఈ విద్యార్థి రైల్వేకోడూరు మండలంలోని ఎస్.కొత్త పల్లె జానకిపురం గ్రామానికి చెందిన తిరుమలేశు, రాజేశ్వరి లకు మొదటి సంతానం ఉదయ్‌కిరణ్ కాగా యశ్వంత్, మహేష్‌లు ఉన్నారు. మంగళవారం సాయంత్రం పాఠశాల వదలి రోడ్డుపైకి వచ్చి రోడ్డు దాటుతున్న సందర్భంలో ప్రమా దవశాత్తు లారీ ఉదయ్‌కిరణ్‌కు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సందర్భంలో పోలీసులు కేసు నమోదు చేసి శవపరీక్ష నిమిత్తం రాజంపేటకు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



లారీ ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందిన విద్యార్థి ఉదయ్‌కిరణ్



ఉదయ్‌కిరణ్ (ఫైల్‌ఫోటో)

### జానకిపురంలో విషాదఛాయలు

రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట కొత్తపల్లె జానకిపురం నందు పదో తరగతి చదువుతున్న ఉదయ్‌కిరణ్ మంగళవారం సాయంత్రం మృతి చెందడంతో ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రతిరోజు స్కూల్‌కు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకునే ఉదయ్‌కరిణ్ మృతిచెందాడన్న సమాచారం తల్లిదండ్రులకు, బంధువులకు తెలియడంతో ఒక్కసారిగా సంఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు.

### లారీ డ్రైవర్లూ... ప్రధాన రహదారిలో స్పీడు తగ్గించాలి:

రైల్వేకోడూరు పట్టణంలో ప్రధాన రహదారిపై లారీలను నడుపుతున్న డ్రైవర్లు పూర్తిస్థాయిలో నిదానంగా వెళ్లాలని పాఠశాలల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా ప్ర ధాన రహదారిలో పాఠశాలలకు చెందిన, కాలేజీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వెళుతున్న సందర్భంలో లారీ డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలను నడపాలని ముఖ్యంగా పాఠశా లలకు వెళ్లే దారుల్లో సంబంధిత పోలీసు అధికారులు కానిస్టే బుళ్లను తప్పక ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రధాన రహదారిలో పోలీసులు లేకపో వడంతో ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటి కైనా సంబంధిత జిల్లా ఎస్పి స్కూలుకు వెళ్లే సమయంలో పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఏఐపిపి ఏపీ కన్వీనర్‌గా చిదంబర్ రెడ్డి

రాయచోటి, ఆగస్టు 01 ప్రభాతవార్త :

అఖిల భారత పంచాయతీ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ గా అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎం చిదంబరెడ్డి నియామక పత్రం మంగళవారం అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1958 లో రూపొందించబడిన పంచాయతీరాజ్ చట్టం కాలాలకు అనుగుణంగా మార్పులు సవరించి సర్పంచుల యొక్క నిధులు విధులు హక్కులు గౌరవ వేతనం సాధిస్తామని ఆయన తెలిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కలిసి సర్పంచుల సమస్యలు ఎవరిస్తామన్నారు న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కోసం 15 సెంట్లు స్థలం లో భవన నిర్మాణం చేపడతామని తెలిపారు రాష్ట్ర నాయకులను దేశ నాయకులను కలిసి సర్పంచుల యొక్క సమస్యల పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు



# వ్యవసాయ దుఖాణాలలో తనిఖీలు ఎక్కడ..!



రాయచోటి, ఆగస్టు 1 ప్రభాతవార్త :

జిల్లాలో వ్యవసాయ శాఖ నిఘా నిద్రపోతుంది ఎరువుల దుకాణాలను తనిఖీల ఊసే ఎత్తకపోవడంతో ఎరువుల దుకాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు కొందరు వ్యవసాయ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ షాపుల తనిఖీలను మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. ఇక వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న పరిణా మాలను రైతన్నలకు చెప్పడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. సమావే శాలకు వెళ్ళామా వచ్చామా అనే రీతిలో కొందరు వ్యవసాయ అధికారులు ఉండడం గమనార్హం. వ్యవసాయ శాఖ కార్యాలయాలు చాలావరకు అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. రైతులకు సహకారం సలహాలు ఇస్తూ ఎరువుల అమ్మకాలపై నిగా పెట్టాల్సిన వ్యవసాయ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి అవేమి పట్టించు కోవడం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పట్టణాల్లో ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలతో పాటు ఎరువులు విక్రయిస్తున్న అధికారులు ఆ దిశగా దృష్టి సా రించిన దాఖలాలు లేవు ఫలితంగా డీలర్లు ఎరువులు విక్రయాల్లో నిబంధనలు పాటించడం లేదు ఎరువుల విక్రయాల్లో ప్రైవేట్ డీలర్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు వెలుగు చూస్తుంది ఖరీఫ్ సీజన్లో కొంతమంది డీలర్లు చెప్పిన ధరలకు రైతులు ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది విత్తనాలు ఎరువులు పై వ్యవసాయ శాఖ అధికారుల నియంత్రణ పూర్తిగా కొరబడింది ఫలితంగా అధికారు లు సిబ్బందికి కాసులు పండిస్తోంది సంబంధిత వ్యవహారాల్లో జిల్లా కార్యాలయంలో కొందరి ఆదేశాలతో తూతూ మంత్రంగా ఎరువులు షాపులను తనిఖీ చేయడం మి నహా నిఘా పెట్టడం లేదు ప్రైవేటు డీలర్లతో కొంతమంది వ్యవసాయ అధికారులు లాలూచీపడి ఆ దిశగా దృష్టి పెట్టకుండా అక్రమాలకు అండగా నిలుస్తున్నట్టు తెలు స్తుంది అధికారులతో డీల్ కుదుర్చుకుంటున్న ప్రైవేటు డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విత్తనాలు ఎరువులు అక్రమ నిలవలను నిరోధించేందుకు తనిఖీలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తున్న అధికారులు మాత్రం నామమాత్రంగా దాడులు చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అన్నదాతలకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుమందులు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టం చేస్తున్న ఆయన ఆశయానికి వ్యవసాయ శాఖ అధికారులు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. నకిలీ నిషేధిత పురుగుమందులు విత్తనాలు విచ్చలవిడిగా విక్రయిస్తూ అన్నదాతల నుంచి లక్షల రూపాయలు దండుకుంటున్నారు వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో ఆంతరం ఏమిటన్నది అర్థం కాకుండా ఉంది. చట్టంలోని లోసుగులను తమకు అనుకూలంగా మార్చుకొని కొందరు అక్రమార్కులు నకిలీలు అంటగట్టి రైతులను నిలువునా ముంచిన సంఘటనలు కోకొల్లలుగా జరిగాయి వాస్తవానికి డీలర్లు ఏమి మందులు ఇస్తున్నారు అన్న విషయం రైతులకు తెలియదు రైతుల్లో చాలామంది నిరక్షరాస్యులు ఉండడంతో మందుల కంపెనీల పై అవగాహన ఉండదు మొదటి నుంచి కూడా డీలర్ల పై ఉన్న నమ్మ కంతోనే రైతులు ఎరువులు కొను గోలు చేస్తుంటారు అటువంటి రైతులు తీవ్రంగా నష్టపోతున్న సం ఘటన కూడా చూసాం. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే చాలు నకిలీ విత్తనాలు మార్కెట్లోకి వస్తున్నాయి. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న స్థానికంగా ఉండే వ్యవసాయ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు నకిలీలతో అన్నదాత బేజారవుతున్నాడు పలు కంపెనీలకు చెందిన డీలర్లు విత్తనాలను గ్రామాల్లో విక్రయిస్తుంటారు అలాంటి వారిని నమ్మవద్దని రైతులను చైతన్య పరచడంలో అధికారులు విఫలమవుతున్నారు.

### రసీదు తప్పని సరి

రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి నష్టం వాటిల్లినప్పుడు రసీదు ఉంటేనే ప్రభుత్వం తరపున సాయం అందే వీలుంటుంది సంబంధిత కంపెనీ పై కేసు నమోదు చేసే అవకాశం ఉంది జిల్లాలో నకిలీ విత్తనాలతో అక్కడక్కడ నష్టపోతున్న అన్నదాతల నుంచి ఫిర్యాదులు అందుతున్న విచారణ దశకు వచ్చేసరికి కేసు నీరు కారుతుంది ఇందుకు ప్రధాన కారణంగా కొనుగోలుదారుల వద్ద ఎలాంటి రసీదు లేకపోవడమే గ్రామాలకు వచ్చి విత్తనాలు విక్రయించేవారు ఎలాంటి రసీదులు ఇవ్వకుండా రైతులకు అంట కడుతున్నారు. అవగాహన లేని కారణంగా రైతులకు నష్టం వాటిల్లుతుంది విత్తనాల పాకెట్లపై ఎక్కడ తయారు చేశారు ఎక్కడ ప్యాకింగ్ చేశారు. ఎవరు మార్కెట్ చేస్తున్నారనే సమాచారంతోపాటు అందులో మొలక శాతం జెన్యూ స్వచ్ఛత తదితర విషయాలను ముద్రించాలి అయితే విత్తన కంపెనీలు కొన్ని ఈ నిబంధనలు పాటించకుండా పుట్టగొడుగుల్లా మార్కెట్లోకి వస్తున్నాయి.

### అక్కరకు రాని సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్లు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో ప్రజలకు అన్ని రకాల సేవలు కల్పించాలని ఉద్దేశంతో సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి అందులో అన్ని రకాల శాఖలను నియమించింది అందులో వ్యవసాయ శాఖ అసిస్టెంట్లను నియమించింది. చాలామంది అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులకు సూచనలు సలహాలు ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదు. సచివాలయానికి రావడం హాజరు వేసుకొని తిరిగి వెళ్లడం జరుగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

# తెలుగుదేశం మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్ళాలి

### ప్రచార రథాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు, ఆగష్టు 01 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మేనిఫెస్టోకు సంబంధించిన పథకాల గురించి ప్రజలలోకి తీసుకువెళ్ళేందుకు ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళల కోసం విడుదల చేసిన మేనిఫెస్టో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలకు, అన్ని ప్రాంతాలకు తీసుకువెళ్ళి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. మహిళా శక్తి గురించి మేనిఫెస్టోలో విడుదల చేసిన ప్రకారం ప్రతి మహిళకు చేయూతగా ఉంటుందని పేర్కొన్నారు. ఆడ బిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుకునే వారు ఉంటే వారందరికి ఏడాది 15 వేల రూపాయలు, ప్రతి మహిళకు ఎక్కడికి ప్రయాణం చేయాలన్నా ఉచితంగా బస్సు సౌకర్యం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని, వీటన్నింటిని ప్రజలలోకి తీసుకువెళ్ళి పార్టీ ప్రాముఖ్యతను తెలియజేయాలని వారు పేర్కొన్నారు. ఈ పథకాల వలన మహిళల అభివృద్ధి జరగడంతో పాటు రాబోవు



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

రోజులలో మరిన్ని పథకాలను మహిళా శక్తిలో ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిటీ నాయకురాలు ఝాన్సీ, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు లక్ష్మిదేవి, కొండూరు సర్పంచ్ సుధ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

రామాపురం ఆగస్టు 1, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పీలేరు సూరకాలపేట వాస్త వ్యులు మహమ్మద్ రఫీ ఆర్థిక సౌజ న్యంతో మంగళవార మండలంలోని బండపల్లి సమీపంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని లయన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి.తెలిపారు.అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని, ప్రజలకు ఉప యోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. అనంతరం దాత మహమ్మద్ రఫీ మాట్లాడుతూ తమ కుటుంబ సంక్షేమం కోసం ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ప్రేమా లయంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు, రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమా లు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో కోశాధి కారి లయన్ వి.హరీష్ చంద్, మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్, లయన్ వినోద్‌కుమార్‌నాయక్, సభ్యులు సజీర్ బాషా, హేమంత్, ప్రేమాలయం మేనేజర్ సుబ్బయ్య, దేవనాథ్ రెడ్డి దాత కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారుల తనిఖీలు

నకిలీ సిగరెట్ ప్యాకెట్లు స్వాధీనం

మైదుకూరు ఆగస్టు 1, ప్రభాతవార్త

మైదుకూరు పట్టణనందు మంగళవారం అక్రమంగా సిగరెట్ల అమ్మకం దారులపై ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగిందని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు.ఈ తనిఖీలు కడప రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ అడిషనల్ సూపర్నెండెంట్ అఫ్ పోలీస్ షేక్ మాసుంబాష ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో న్యూ వినాయకనగర్ కు చెందిన వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి నుండి వివిధ రకాలైన నకిలీ సిగరెట్లు మొత్తం 831 ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగినదని వాటి విలువ మొత్తం 2,82,540/-పై విధంగా నకిలీ సిగరెట్లు అమ్ముటకు అతని వద్ద ఎలాంటి అనుమతులు లేవని మరియు పై సిగరెట్లపై ఎమర్పి ధర ముద్రణ గాని, ఆరోగ్య హెచ్చరికలు గాని ఏమీ లేవని. పై విషయం మీద వెంకట సుబ్బయ్య అతనికి సహకరించిన ప్రొద్దుటూరుకు చెందిన వంకదారి సుబ్బయ్యలపై మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చెయడమైనది. ఈ తనిఖీలలో పాల్గొన్న వారు విజిలెన్స్ అధికారులైన రెడ్డెప్ప, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, శ్రీనివాసులు, అసిస్టెంట్ జియాలజిస్ట్, విజయ్ కిషోర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బద్వేల్ గంతి. చంద్రశేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

కమలాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త:



తల్లిపాలకు మించిన అమృతం వేరొకటి లేదని పుట్టిన ప్రతి బిడ్డకు అమ్మ పాలె సమతుల ఆహారమని కమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సుజామని అన్నారు. మంగళవారం కమలాపురం సెక్టార్ పరిధిలోని 14వ వార్డు 4వ అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ తల్లీ బిడ్డకు ఇచ్చే పాలలో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించబడుతుందన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలన్నారు. మొదటి ఆరునెలల వయసు వరకు బిడ్డకు తల్లిపాలు 2 సంవత్సరాల వయసు వరకు లేదా వీలైనంత కాలం ఇప్పించవచ్చన్నారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి ఇచ్చే సహజ సిద్ధమైన టీకా అన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైన పౌష్టికాహారం అన్నారు. ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శంషాద్ బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు సునీత, లక్ష్మి, సహాయ కార్యకర్త యశోధ, గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు శిక్షణ

దువ్వూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:



స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం మండలంలోని ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య శ్రీ సిబ్బందికి డా.షమీరా ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో డాక్టర్ మాట్లాడుతూ వర్షాల సీజన్ వచ్చిందని వాతావరణంలో మార్పులు వచ్చాయని ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వస్తాయని వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జ్వరాలు, వైరల్ ఫీవర్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఈ ఆశా యాప్‌పై శిక్షణ ఏర్పాటు చేశారు. తల్లిపాల ప్రాము ఖ్యత, గర్భనిర్ధారణ పరీక్షలు ఎలా చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.సురేష్‌బాబు, వికసిత, వైద్యసిబ్బంది విజయకుమారి, శాంత కుమారి, మురళీధర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నలుగురు జూదరులు అరెస్ట్

దువ్వూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మదిరేపల్లె గ్రామపొలాల్లో జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3200 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి మైదుకూరు కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేలా బోధన చేపట్టాలి

### అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ పురుషోత్తం



రాయచోటి టౌన్ ఆగస్టు 1, ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు బోధన చేపట్టాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం సూచించారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఎఫ్ ఏ వన్ పరీక్షల తనిఖీలో భాగంగా రాయచోటి పట్టణంలోని డైట్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన తొమ్మిది,పది పరీక్షలు రాసిన విద్యార్థుల ప్రశ్నపత్రాల సమాధానాలను పరిశీలించి విద్యార్థులతో చర్చించారు.విద్యార్థుల రాసిన సమాధానమును వారితోనే మరొక్కసారి చెప్పించి వారు రాసిన సమాధాన పత్రాలను పరిశీలించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల,తెలుగు ఉపాధ్యాయులతో ప్రశ్నపత్రాల తీరును, విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను సమాధాన పత్రాల దగ్గర ఉంచుకొని చర్చించారు. విద్యార్థులు జవాబులు రాసిన తీరును ఆయన అభినందించారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులందరూ కూడా ఎఫ్ ఏ వన్ పరీక్షల సంబంధించిన సిలబస్ ఉపాధ్యాయులు పూర్తిచేశారా లేదో పరిశీలించి ప్రతి తరగతిలో ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా పరిశీలించి సిలబస్ పూర్తి చేసిన పేజీలో సంతకాలు చేయా లన్నారు. దీనిని ప్రధానోపాధ్యాయులు విధిగా పాటించినప్పుడే అందరూ ఉపాధ్యాయులు వారి వారి సబ్జెక్టుల యొక్క సిలబస్ సకాలంలో పూర్తి చేయగలరన్నారు.ఎఫ్ ఏ 1 పరీక్షల మూల్యాంకనాన్ని వెంటనే పూర్తి చేసి వారికి వచ్చిన మార్కుల ఆధారంగా విద్యా ర్థులను గ్రూపులుగా విభజించి విద్యా ప్రమాణాల పెంపుకు అందరూ ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు ప్రస్తుతం ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగడానికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండూరు శ్రీనివాసరాజు, ఫణీంద్ర, లోకేశ్వర్ రెడ్డి,శివ పార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఎస్‌పి డ్యామ్ గేట్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి

### – టిడిపి మండలాధ్యక్షుడు రామచంద్రారెడ్డి





పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 01ప్రభాతవార్త:

బి.కోడూరు మండల పరిధిలోని సగిలేరు ఎల్ఎస్పీ డ్యామ్ గేట్ల మరమ్మతు పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో దిన పత్రికల్లో వార్తా కథనాలు రావడంతో, యువగళం పాదయాత్రలో భాగంగా బద్వేల్ నియోజకవర్గానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వచ్చిన సందర్భంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎల్ఎస్పీడ్యామ్ పనులు నత్తనడకన సాగుతూ ఉండడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నారా లోకేష్‌కు తెలియజేశామని బి.కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆ తర్వాత అధికారుల్లో కొద్దిగా చలనం రావడం జరిగిందని ప్రజలు ప్రారంభించారని మరమ్మత్తు పనులు అతి త్వరలో పూర్తి చేయాలన్నారు. పూర్తయినా వెంట నే చెరువులకు నీరు నింపి రైతులకు నీటి సరఫరా చేయడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప జిల్లా పర్యటనకు రావడం జరుగుతుందని ఈ సందర్భంగా బి.కోడూరు మండల నుండి ఎల్ఎస్పీ డ్యామ్ మరమ్మత్తు పనుల గురించి చంద్రబాబు నాయుడుకు వివరించేందుకు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పేరును మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు పంపడం జరిగిందని ఆయన అన్నారు.

## హింసపై మహిళాపోరు రాష్ట్ర జీబ్‌యాత్ర జయప్రదం చేయండి

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 01ప్రభాతవార్త:



స్థానిక పోరుమామిళ్ళలోని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నందు పోరుమామిళ్ళ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా సంఘం) మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి గౌసియాబేగం మాట్లాడుతూ జులై 28 నుండి ఈనెల 9 వరకు తలపెట్టిన హింసపై మహిళా జీబ్ పోరుయాత్ర బుధ వారం 9 గంటలకు ఆత్మకూరు నుండి పోరుమామిళ్ళకు చేరుకొని ఆర్టీసి బస్టాండ్ నందు బహిరంగ సబ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, కార్యవర్గ సభ్యులు సావిత్రి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున మహిళలు, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు, గృహిణిలు అందరూ పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు లక్షుమ్మ, వెంకటలక్షుమ్మ, మాబున్ని, రంతున్నీసా, బసిరూన్, మున్నీ పాల్గొన్నారు.

## జగన్ హయాంలో ఎకరా కూడా పెరగని సాగు

### - టెండరుతోనే సరిపెట్టుకున్న ఇరిగేషన్ పనులు

### - ఒక్క పరిశ్రమను కూడా పులివెందులకు తీసుకురాలేని సీఎం జగన్

పులివెందుల, ఆగస్టు 1, ప్రభాతవార్త :



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ఎకరా కూడా సాగుభూమి పెరగలేదని, సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి విస్తరణ పనులకు సంబంధించి రూ.3500కోట్లు పనులకు టెండర్లు పిలిచారని, అందులోను మెగా కంపెనీకి అప్పచెప్పారని, ఆ కంపెనీ వారు టన్నెల్ పనులు పూర్తి చేశారని, కానీ బిల్లుల చెల్లింపులు జరగకపోవడంతో పనులు ఆపివేసి వెళ్లిపోయారన్నారు. ప్రస్తు తం ఆ టెండరుకు సంబంధించి రద్దయ్యే పరిస్థితిలో ఉందన్నారు. ఉన్నత పదవి లో ఉండి సొంత నియోజకవర్గంలోని నిర్మాణాలకు సంబంధించి బిల్లులు చేయక పోవడంతో సదరు కంపెనీ పనులు నిర్వహించకుండా వెళ్లిపోవడం దారుణమైన విషయం అని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పులివెందులలో పర్యటించనున్నారని, ఈ నియోజకవర్గంలో గతంలో ప్రారంభమైన ఇరిగేషన్ పనులు ప్రస్తుతం జగన్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి ఇప్పటికీ పూర్తికాని పనులను ఏ విధంగా పూర్తి చేయగలుగుతామో ప్రణాళికలు చేసి ప్రజల ముందు చెబుతారన్నారు. పులివెందుల ప్రాంతంలో 40ఏళ్లుగా వైఎస్ కుటుంబం నుండే ఉన్నత పదవులు అందించారని, రాష్ట్ర అత్యున్నత పదవులను కూడా ప్రజలు అందించారన్నారు. కానీ ఈ ప్రాంత యువత కోసం ఒక్క పరిశ్రమ కూడా తేలేకపోయారని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలం అయ్యారన్నారు. బుధవారం జరగబోయే చంద్రబాబునాయుడు పర్యటనను పార్టీ వర్గీయులే కాకుండా మేథావులు, విశ్రాంత ఉద్యోగులు, నిరుద్యోగ యువత వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇరిగేషన్ పనులలో దాదాపు 2వేల క్యూసెక్కుల నీరు అందించడం కోసం రూ.2000కోట్లు మైక్రో ఇరిగేషన్, రూ.1500కోట్లతో కెనాల్ పనులకు ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు రచించడం స్వాగతిస్తున్నామని, నాలుగేళ్లవుతున్నా కేవలం ఆ పనులు టెండర్లకే పరిమితం అవడం దారుణం అన్నారు. పులివెందులలో 8వేల ఇళ్లు కట్టిస్తానని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని, ఇప్పటికే 8వేల ఇళ్లకు సంబంధించి రూ.70కోట్లు నిధులు మంజూరయ్యాయని, అంటే దాదాపు 50శాతం అనగా ఇంటికి రూ.2 లక్షల చొప్పున నిధులు విడుదలైనా 500ఇళ్లు కూడా పూర్తి కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి వస్తున్న నిధులే కాకుండా ఇళ్లు వచ్చిన ప్రతి లబ్ధిదారురాలిని భయపెట్టి, ప్రలోభపెట్టి రూ.35వేలు అదనంగా తీసుకున్నారని, కానీ ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. ఇక శ్రీరామహాల్ రోడ్డులో వర్షం వస్తే సముద్రమే నయమని, ఇక్కడున్న సమస్యల పరిష్కారం గురించి అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇప్పటికీ పరిష్కారం చూడలేదన్నారు. అదే మాకు అవకాశం ఇస్తే వారం రోజుల్లోనే సమస్యను పరిష్కరించి చూపిస్తామన్నారు. ఇప్పటికైనా పులివెందుల వాసులు ఆలోచించాలని, ఒక్కసారి తెదేపాకు అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో, యువతకు ఉద్యోగ అవకాశాలు ఏవిధంగా ఇస్తామో మీకే అర్థం అవుతుందన్నారు. బుధవారం మార్కెట్‌యార్డు వద్ద నుండి పూలంగళ్ల మీదుగా ర్యాలీగా వచ్చి అక్కడ ప్రజలను ఉద్దేశించి నారా చంద్రబాబునాయుడు మాట్లాడనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు, మేథావులు, యువత పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, మహబూబ్‌బాషా, భాస్కర్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాస పూజలు

బద్వేలు అర్బన్, ఆగస్టు 01 ప్రభాతవార్త :



శ్రావణ మాసం పురస్కరించుకొని మంగళవారం సిద్దవటం రోడ్‌లోని శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో తెల్లవారుజామున ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉభయదాతలుగా శ్రీకృష్ణ టెక్స్‌టైల్స్ తులసి వెంకట శివ నారాయణ, సతీమణి ఇందుమతి, యదాళ్ళ జయసింహరాజు, సతీమణి కాత్యాయణి, రాజవోలు శ్రీనివాసులు, సతీమణి సుమలత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సేవాశ్రమానికి టి.వి. వితరణ

కాశినాయన, ఆగస్టు 01 ప్రభాతవార్త :

కలసపాడు పట్టణానికి చెందిన మానవతా వాది, తెలుగు గంగ ఉద్యోగి అయిన బుడత మదన్‌మోహన్ యాదవ్ మంగళవారం మండలంలోని ఓబుళాపురం గ్రామ సమీపాన ఉన్న వివేకానంద సేవాశ్రమానికి ఒక టి.వి.ని వితరణ చేశా రు. ఈ సందర్భంగా బుడత మదన్‌మోహన్ యాదవ్ మాట్లాడుతూ వివేకానంద సేవాశ్రమంలోని అభాగ్యుల కాలక్షేపం కోసం తన తల్లి కీ॥శే॥ బుడత సావిత్రమ్మ, తన ధర్మపత్ని బుడత సుభాషిని జ్ఞాపకార్థం టి.వి.ని అందించా నని పేర్కొ న్నారు. అనాథలకు అమోఘమైన సేవలు చేస్తున్న వివేకానంద సేవాశ్రమా నికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఆయన తెలిపారు. టివిని వితరణగా అందిం చిన మదన్‌మోహన్ యాదవ్ సహృదయతకు వివేకానంద సేవాశ్రమం వ్యవస్థా పకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడుదాం

బద్వేలు, ఆగస్టు 01 ప్రభాతవార్త :




ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పాటు పడాల్సిన అవసరం ఉందని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ అన్నారు. పట్టణంలోని గాండ్లవీధిలో ఉండే శ్రీ చైతన్య పాఠశాలలో హరిత భారత్ కార్యక్రమం శ్రీ చైతన్య పాఠశాల ఏజిఎం రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ కాలుష్య నివారణకు పచ్చదనం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ఇంటి ముందు చెట్లు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. చెట్లు మానవాళి మనుగడకు ఎంతగా నో దోహదపడుతాయని, నేడు జరుగుతున్న ఇబ్బందులు పచ్చదనం హరించుకు పోవడం వలనే జరుగుతున్నాయన్నారు. ప్రపంచ దేశాలలో జరుగుతున్న అనేక సంఘటనలు నిదర్శనంగా తీసుకొని దేశాన్ని హరిత భారత్‌గా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భావితరాలకు చెట్లు ఎంతగానో దోహదపడుతాయని విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో అధ్యాపక బృంధం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ మణికంఠ, ఏవో నాగేష్, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ సబీన పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

పులివెందుల రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త :



రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఎస్ఎంఎస్ కంపెనీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సౌదాగర్ అన్నారు. ఇప్పట్ల సమీపంలోని లీలావతి ఛారిటబుల్ ట్రస్టు వృద్ధాశ్రమంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన ఇబిరంలో ఎం.తుమ్మల పల్లె యురేనియం పరిశ్రమలోని ఎస్ఎంఎస్ చీఫ్ విజిలెన్స్ అధికారి ఖలీల్ సౌదాగర్ ఆధ్వర్యంలో దాదాపు 80మంది సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిదాలాలలో కన్నా రక్తదానం మిన్న అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎంతోమంది రక్తం అందుబాటులో లేక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి మంచిదే కానీ హానీ ఏమీ ఉండదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పవన్‌కుమార్, రెడ్డిసురేష్, శంకర్, డాక్టర్లు పాల్గొన్నారు.

## పత్ర సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా చల్లా సునీల్‌కుమార్

పులివెందుల, ఆగస్టు 1, ప్రభాతవార్త :



ఏపీ పత్ర సంక్షేమ సంఘం నూతన కమిటి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా చల్లా సునీల్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరాయుడు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ పత్ర కులస్థులు రాష్ట్ర వ్యాప్తంగా 18 నియోజకవర్గాలలో ఉన్నా రని, ఈ విషయాన్ని గుర్తించి చట్టసభలో అవకాశం కల్పించాలన్నారు. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆశడే నిర్వహణ



వేంపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త :

మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమా వేశంలో డీపీఎంయూ డాక్టర్ నాగ శేష భూషణ్‌రెడ్డి, డీపీవో నారాయణలు మాట్లాడారు. ఆశ యాప్ గురించి అవగాహన కల్పించారు. ఆన్‌మోల్, ఆర్‌సీహెచ్ పోర్టల్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా బేగం, సీహెచ్‌వో వెంకటరత్నం, సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## ఘనంగా తులసిరెడ్డి జన్మదిన వేడుకలు

వేంపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త :



ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి 72వ పుట్టిన రోజు వేడుకలను వేంపల్లెలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యాయుడు, ఏఐసీసీ సభ్యుడు మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తులసిరెడ్డి గృహంలో బాణసంచా పేల్చి, కేకు కట్ చేశారు. రాజీవ్‌నగర్ కాలనీ, మదర్‌థెరిస్సా వృద్ధాశ్రమాలలో అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.రామక్రిష్ణ, తిరుమల శెట్టి వేమయ్య, ఉత్తన్న, జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, బద్రి, మణికంఠ, అనీల్, సూరి, శివయ్య, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ద్వార బంధానికిరూ.30వేలు విరాళం

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం వడ్డేపల్లిలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ, వడ్డేపల్లి గ్రామస్థులు కలిసి కోదండరామ స్వామి ఆలయాన్ని నిర్మించాలని సంకల్పించారు. గ్రామస్థుల సంకల్పానికి తోడుగా దిన్నెపాడు మాజీ సర్పంచ్, జిల్లా వ్యవసాయ శాఖ సహాయ మండల సభ్యులు రవిరాజు రూ.30వేలు ద్వారబంధనం కోసం విరాళంగా ఇచ్చి భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు ఆయనను అభినందించి కృతజ్ఞతలు తెలిపి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దేవాలయాలు భక్తి భావానికి మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక జీవనానికి మత సామరస్యానికి ప్రతీకని దిన్నెపాడు రవిరాజు తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకారం అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గడప గపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

కమలాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త:

కమలాపురం మండలం చిన్నచెప్పలి గ్రామ సచివాలయ పరిధిలోని చిన్నచెప్పలి, బయనపల్లె గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ విచారించారు. అర్హులు ఎవరైనా ఉండి పథకాలు అందకుంటే తమ దృష్టికి తేవాలని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇంటి వద్దకే వచ్చిందని సమస్యలు ఉంటే తెలపాలన్నారు. అధికారులను సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్త సమ్మె

జమ్మలమడుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలుఅమలుకై ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐ టీయూ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు కె.లక్ష్మీదేవి, జమ్మలమడుగు సీఐటీయూ సెక్రటరీ విజయ్ తెలిపారు. మంగళ వారం జమ్మలమడుగు మున్సిపాలిటీ మాస్టర్ పాయింట్ వద్ద నిరసన కార్య క్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. 123 మున్సిపల్ కార్పొ రేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో 40వేలకు పైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా (ఆప్కాస్) 10 వేలకు పైగా సీపీఎస్ ఉద్యోగులు, 2వేల మంది క్లాప్ డ్రైవర్లుగా పని చేస్తున్నారని తెలిపారు. వారం దరూ పట్టణాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణ మంచినీటి నిర్వహణ, వీధిలైట్లు, పార్కులు, భూగర్భ డ్రైనేజీల నిర్వహణ, టౌన్ ప్లానింగ్, ఆఫీసు నిర్వహణ తదితర సేవల ద్వారా రాష్ట్రంలోని 40 శాతం జనాభాకు వెలకట్టలేని సేవలందిస్తున్నామన్నారు. సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో అప్పటి సీఎం చంద్రబాబునుద్దేశించి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌కు పెద్ద తేడా లేదని వారిని నమ్మించి మోసం చేశారని మీరు వాళ్లని పర్మినెంట్ చేయకపోతే మా ప్రభుత్వం వచ్చాక పర్మినెంట్ చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. పాదయాత్రలో ఆరు నెలల్లో మన ప్రభుత్వం రాగానే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని చెప్పారని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు నాగన్న, కోశాధికారి శివన్న, మున్సిపల్ కార్మికులు, గంగాధర్, పుల్లయ్య, మైఖేల్, రవి, దివాకర్ పాల్గొన్నారు.

## షాహి ఈద్గాను పరిరక్షించాలి

### – జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి

జమ్మలమడుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలోని పెన్నా నది ఒడ్డున గల పురాతనమైన షాహీ ఈద్గా ప్రాంగణాన్ని పరిరక్షించాలని షాహీ ఈద్గా కమిటీ అధ్యక్షులు మరియు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు అర్బన్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై సుబ్బారావుకు ఈ విషయంపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన షాహీ ఈద్గా ఎంతో పవిత్రమైన స్థలమని ముస్లింలు రంజాన్, బక్రీద్ పండగ సమయాల్లో నమాజు చదువుకునేందుకు పెద్దలు ఏర్పాటు చేవవారని తెలిపారు. ఇలాంటి పవిత్ర ప్రదేశాన్ని కొందరు ఆకతాయిలు మద్యం తాగి ఆ సీసాలు పగలగొట్టడం, జూద మాడడం, అపరిశుభ్రం స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి పర్యవేక్షణలో అధిక మొత్తంలో ఖర్చు చేసి ఈద్గా మైదానానికి ప్రహరీ గోడ ఏర్పాటుకు చేసి ఇనుప కడ్డీలతో తలుపులు చేయించి తాళాలతో భద్రపరిచామని తెలిపారు. ఆకతాయిలు తరచూ తలుపులు పగల గొట్టడం అవాంఛనీయ సంఘటనలు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయంపై పోలలీసులు పర్యవేక్షించి ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని ఈద్గా కమిటీ అధ్యక్షులు, కమిటటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో షాహీ ఈద్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యదర్శుల విధుల నుంచి సచివాలయ సిబ్బందిని తొలగించాలి

పీలేరు,ఆగస్టు 01 ప్రభాతవార్తః



2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభించింది. జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు బూత్ లెవల్ అధికారుల జాబితా ప్రకారం ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ చేయనున్నారు. ఇంత వరకు ఓటు నమోదుచేసుకోనివారు కొత్త ఓటర్ల నమోదు తో పాటు చనిపోయినవారు , శాశ్వతముగా వలస వెళ్లినవారిని గుర్తించి నిబంద నలు మేరకు ఓట్లను తొలగించే ప్రక్రియను నెల రోజులు పాటు చేయనున్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లుగా సచివాలయ సిబ్బందిని నియమిం చడం పై ప్రతిపక్షాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ వైస్ ఛైర్మన్ షేక్ మహబూబ్‌బాషా డిమాండు చేశారు. సుమారు నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అందించే వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర, జగనన్న చేదోడు వంటి వివిధ సంక్షేమ పథకాలు ఆయా సచివాలయం పరిధిలో వీరి ద్వారానే అందుతున్నాయి. కాబట్టి ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్నారు. బీఎల్‌ఓలుగా సంక్షేమ కార్యదర్శులుంటే ఓటర్లును ప్రభావితం చేస్తారని అందువల్ల వారిని తప్పించాలని డిమాండు చేస్తున్నారు. గత ప్రభుత్వాలు ఈపని చేయడానికి ఉపాధ్యాయులను నియమించేవారన్నారు. బూత్‌లెవల్ ఆఫీసర్లుగా సచివాలయం కార్యదర్శులను తొలగించాలని డిమాండు చేశారు.

## మెడికల్ మాఫియా హబ్‌గా ఆంధ్రప్రదేశ్

### మెడికల్ మాఫియా ఆగడాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

పీలేరు, ఆగస్టు 01 ప్రభాతవార్తః



ఆం ధ్రప్రదేశ్ రా ష్ట్రం మెడికల్ మా పియాకు హబ్‌గా తయారైందని మాఫి యాను నియంత్రించ వలసిన ప్రభుత్వం అధికారులే లంచాలకు అల వాటుపడి మెడికల్ మాఫియాను ప్రోత్సహిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టీఎల్ వెంకటేష్ విమర్శించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని నాసిరకం మందులు ఒకే రకమైన పేర్లతో అక్షరాలు మార్చి పది విలువ చేసే మందులను వంద రూపాయలకు అమ్ముతునా న్నరు, ఆసుపత్రి యాజమాన్యాలుమల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల పేర్లుతో ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం దరల పట్టిక పెట్టవలసి ఉండగా నిబంధనలను కాలరాసి టెస్టులు మా వద్దే చేయించుకోవాలని మందులు మావద్దే కొనుగోలు చేయాలని యాజమా న్యం వారే మందుల దుకాణాలు నిర్వహించి ఫార్మశీల వద్ద నుంచి ఎక్కు వ కమిషన్లకు తీసుకొచ్చి ప్రజల వద్ద ఎమ్మార్పీలతో అమ్ముతున్నారు. పైవిధంగా ప్రజలను మెడికల్ మాఫియా పీడిస్తుందన్నారు. ఇకనైనా స్పందించి మెడికల్ మాపియాను నియంత్రించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రజల్లో చైతన ం తీసుకు వచ్చే విధంగా కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ మాపియాపై చర్యలు తీసుకోవాలని

## ఆశ కార్యకర్తలు ఆరోగ్యసేవలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలి

### డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్

కేవి.పల్లె,ఆగస్టు 01 ప్రభాతవార్తః



మండంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీ ని ఆశాదినోత్సవం సందర్భంగా డీపీఎంఓ (ఎన్‌హెచ్‌ఎమ్) డాక్టర్‌లోకవర్ధన్ ఆకస్మి కంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాకార్యకర్తలకు ట్యాబ్‌లు సప్లయి చేశారని వాటి ద్వారా ఆశా కార్యకర్తలు వారికి కేటాయించిన వెయ్యి జనాభాను మ్యాప్ చేసి వారికి అందించు సేవలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఇందుకోసం ఆశాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు యాప్‌ను అప్‌డేట్ చేసుకుని సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశాకార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉండి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని ముఖ్యంగా కరోనా కష్ట కాలంలో వారి సేవలు కొనియాడారన్నారు. 67 రకాల మందులు, 14 రకాల పరీక్షలు ఉచితంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌ఓ భాగ్యలక్ష్మి, గిరిధర్‌రెడ్డి, మహమ్మద్‌రఫీ, కష్ణమ్మ, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ జయప్రదం చేయండి

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**మదనపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్దరణకై ఈనెల 9న చేపట్టే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. మంగళ వారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిన ఫలితంగా 1996లో దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు అయ్యిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2009లో ఏర్పాటు చేశారని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ఇంటి యజమానుల నుంచి సెస్సు రూపంలో వసూలు చేసిన నిధులు కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా ప్రభుత్వాలు వాడుకోవడం అన్యాయమన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందలేదన్నారు. సంక్షేమ పునరుద్దరణకు ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్‌రెడ్డి, సలీంబాషా, వేణుగోపాల్‌రెడ్డి, బషీర్, అష్రప్, బాల క్రిష్ణ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు

**మదనపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



మున్సిపాలిటిల్లో నెలకొన్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అసుల రంగనాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎస్టీయూ టివి.రెడ్డి భవన్‌లో పారిశుద్యకార్మికుల, పాఠశాలల స్వీపర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు ఫుల్‌టైమ్ స్వీపర్లుగా గుర్తించి రూ.8వేలు వేతనం చెల్లించాలన్నారు. స్వీపర్లకు సిఎల్ సెలవులు వర్తింపు చేయాలన్నారు. కరోనా సమయంలో పని చేసిన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీల్లో ఇచ్చిన పారిశుద్య కార్మికుల హామీని నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు వాసు, గోపాల్, మస్తాన్, భాగ్య, ఉమారాణి, రవి, నాగులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనలపై పట్టణంలో భారీ ర్యాలీ

**మదనపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



మణిపూర్‌లో చోటు చేసుకొంటున్న అత్యాచారాల ఘటనలకు నిరసనగా మంగళ వారం జేసిఎం చర్చి ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు, మహిళలు పట్టణం లో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జేసిఎం చర్చి ఛైర్మెన్ డాక్టర్ బి.సునీల్‌కుమార్, సెక్రటరీ జేఈ భక్తవత్సలం మాట్లాడుతూ మణిపూర్ లో జరుగుతున్న ఘటనలను కేంద్ర ప్రభుత్వం అదుపులోకి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను పూర్తిగా నివారించా లన్నారు. త్వరలోనే మణిపూర్ సాధారణ స్థితిలోకి రావాలని కోరారు. మిషన్ కాంపౌండ్, జేసిఎం చర్చి, అవెన్యూరోడ్డు, బెంగుళూరు బస్టాండు, పటేల్‌రోడ్డు మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. మణిపూర్ మరణహోమాన్ని ఆపండి, ప్రజా స్వామ్యాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు. క్రైస్తవ ఐక్యసంఘం ఆధ్వ ర్యంలో జరిగిన ర్యాలీ అనంతరం ఆర్డీఓ ఎంఎస్.మురళికి వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో ట్రెజరర్ బి.ఆనంద్, క్రైస్తవ సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వశాఖల పనితీరుపై డిఎల్‌డిఓ సమీక్ష

**రామసముద్రం, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



రామసముద్రం మండలంలోని పలు ప్రభుత్వశాఖల అధికారుల పనితీరుపై మదనపల్లె డిఎల్‌పిఓ లక్ష్మీపతి మంగళ వారం సమీక్షించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల కేంద్రంలోని రెండు గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది వేల్ఫేర్ అసిస్టెంట్స్, మహిళా పోలీస్ పంచాయితీ కార్యదర్శులు, ఎంఈఓ, ఎంపిడిఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని, బడిఈడు పిల్లలు అందరూ బడిలో చేరేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతివారం సచివాలయంలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని లక్ష్యాలు చేరుకునేలా సంబందిత అధికారులు తమ సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. మహిళా పోలీసులు విధులు బాధ్యతలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించి ఈకేవైసి చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణస్వామి, ఎంఈఓ హేమలత పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖలు త్వరితగతిన క్లస్టర్ల ఏర్పాటు పూర్తి చేయాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**రాయచోటి ఆగస్టు 1, ప్రభాతవార్త**



జిల్లాలో సంక్షేమ శాఖలు త్వరితగతిన క్లస్టర్లు ఏర్పాటు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్లో సంక్షేమ శాఖల అధికారులతో క్లస్టర్ ఏర్పాట్లపై జేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ జీవోఎంఎస్ నెంబర్ 37 ప్రకారం సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్టీ వెల్ఫేర్ తదితర అన్ని సంక్షేమ శాఖలు పరిపాలనా సౌలభ్యము కొరకు క్లస్టర్ ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖల సహాయ సంక్షేమ అధికారులతో ఏర్పాటుచేసిన వర్క్ షాప్ నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో వివరాలు తెలుసు కున్నారు. అనంతరం వివిధ అంశాలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.జాకీర్ హుస్సేన్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులోమ్ మరియు జిల్లాలోని అందరు ఎస్సి, బీసీ సంక్షేమశాఖల సహాయ సంక్షేమ అధికారులు పి రఘురామయ్య, శ్రీరాముల నాయక్, జయప్రకాష్, ప్రేమ సాగర్, శ్రీనివాసమూర్తి ,సురేష్ బాబు, సబిత పాల్గొన్నారు.

# క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ

**మదనపల్లెక్రైం, ఆగస్టు 1 ప్రభాతవార్త :**

మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రి వైద్యులు మంగళశారం 14మంది క్షయ బాధితులకు పౌష్టికాహారం కిట్లును పంపిణీ చేశారు. మదనపల్లె పరిసర ప్రాంతాలకు చెందిన పేద రోగులకు దాతల సాయంతో కిట్లును పంపిణీ చేసినట్లు మెడికల్ సూపరిండెంట్ పద్మాంజలిదేవి, ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు, వైద్యులు పాల్ రవికుమార్, టివి. సూపర్‌వైజర్లు ప్రభాకర్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

**మదనపల్లెక్రైం, ఆగస్టు 1 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పిటిఎం మండలం పట్టెం వాండ్లపల్లె పనంచాయితీ కర్రివాండ్లపల్లెకు చెందిన విష్ణుమోహన్(28), మామ కుమారుడు హరినందన్(2)ను మంగళవారం ద్విచక్రవాహనంలో సమీపంలోని చిల్లర దుకాణం వద్దకు వెలుతుండగా దారిలో ఎదురుగా వస్తున్న బొలోరా వాహనం ఢీ కొంది. ఘటనలో వీరిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# జపాన్‌లో ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులు దృష్టి సారించాలి

**కురబలకోట, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



స్పెసిఫైడ్‌స్కిల్డ్ వర్కర్ క్యాటగిరిలో ప్రభుత్వం ప్రత్యేక వీసాలు ఇవ్వనున్నదని జపాన్ ప్రొఫెసర్ టెట్సు జీకు బోయమా తెలిపారు. జపాన్ ప్రతినిధుల బృందం మూడు రోజులు పాటు మిట్స్ కళాశాలను సందర్శించారు. ఇందులో భాగంగా మంగళవారం అధ్యాపకులు విద్యార్థులతో ఇంటరాక్షన్ సెసన్ నిర్వహించారు. ప్రొపెసర్ టెట్సు జీకుబోయమా మాట్లాడుతూ కన్‌స్ట్రంక్షన్‌మిషన్‌ఆర్ట్ అండ్ టూ ఇండస్ట్రీ ఎలక్ట్రానిక్స్ అండ్ షిప్ బిల్డింగ్ అండ్ షిప్ మిషనరీ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయని తెలిపారు. 2030నాటికి జపాన్‌లో రూ.60లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉద్యోగం కోసం యువ ఇంజనీర్లు జపాన్‌వైపు దృష్టి సారించాలని ఉద్యోగ ఎంపికలో జపనీస్ బాషా నైపుణ్యం అనేది కీలకమన్నారు. విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. ప్రొపెసర్ యూకాలి సిరాటో, ప్రొపెసర్ హాకోకో అసి మోటో మాట్లాడుతూ జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు గురించి మాట్లాడారు. ఐత్రి బుల్ ఈ సభ్యత్వం వాటి ప్రయోజనం గురించి విద్యార్థులకు వివరించారు. ఇంజనీరింగ్ రంగంలో అనేక పక్షాలలో పొందుపరిచ ఉంటారని ప్రతి విద్యార్థికి పరిశోదనలకు ఈమెంబర్‌షిప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, డీన్ ఇంటర్న నేషనల్ డాక్టర్ శ్రీమంతుబసు, ప్రొపెసర్ డాక్టర్ బసాని చక్రవర్తి, కోఆర్డినేటర్ విజయలక్ష్మి శ్రీరాములు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## – సూపరింటెండెంట్ భవానీ శంకర్

**కలికిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మహల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ భవానీ శంకర్ వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పీహెచ్‌సీ లో రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ భవానీ శంకర్ మాట్లాడుతూ హెల్త్ సెంటర్‌కు చికిత్స నిమిత్తం వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరించి వారి బాధలను విని మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఉన్నతాధికా రులు పర్యవేక్షించే అవకాశం ఉందన్నారు. కావునా విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై ఉన్నతాధికా రులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూపరిం టెండెంట్ హెచ్చరించారు. ఆరోగ్య సెంటర్‌కు కావాల్సిన సౌకర్యాలపై ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదికలు కూడా పంపడం జరిగిందన్నారు. హెల్త్ సెంటర్‌కు వచ్చే గర్భవతులు, చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధి కారులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో అధికారుల చొరవతో విద్యుత్తు సమస్య పరిష్కారం

**కలికిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని పాత హరిజనవాడ, మర్రి కుంట పల్లె రోడ్డులలో ట్రాన్స్‌కో ఏడీప శ్రీనివాసులు, ఏఈ ముసీబర్ రెహమాన్ చొరవతో విద్యుత్తు సమస్య పరిష్కారం అయ్యింది. రెండు విద్యుత్తు స్తంభాలు మరమ్మతుకు గురై కూలేందుకు సిద్ధంగా ఉండి విద్యుత్తు సమస్య తరచూ ఏర్పడేది. ఈ సమస్యను స్థానిక సర్పంచి ఎ.రెడ్డి రామ్ ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసు కెళ్లారు. దీంతో అధికారులు రెండు విద్యుత్తు స్తంభాలు నాటించి లైన్లు లాగడంతో సమస్య పరిష్కారం అయ్యింది. కార్యక్రమంలో స్థానిక సచివాలయం లైన్‌మెన్ నరసింహులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం బిషప్ పిలిప్ మృతి

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

కడప నగరం హెచ్‌బీ కాలనీలో ఉన్న ఏసుక్రీసత్తు ప్రార్థనా మందిరం బిషప్ డా.వి.పి.పిలీప్ మృతి చెందారు. ఇటీవల కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం వారి ప్రార్థనా మందిరంలో తను తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పిలీప్ బిషప్ శిష్యులు, చర్చీ కుటుంబ సభ్యులు, మిత్రులు వారి దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

# 19న మంత్లీ రోలింగ్ ట్రోఫీ చెస్ టోర్నమెంట్

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

కడప నగరం మస్తాన్ వలీ వీధిలో గల హాల్ ఆఫ్ చెస్‌లో 19వ అశ్రఫ్ ప్రసన్న మంత్లీ రోలింగ్ ట్రోఫీ చెస్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్ జిల్లా అసోసిఏషన్ సెక్రటరీ అనీస్ దర్బారీ తెలిపారు. పూర్తి వివరాలకు 8341255151 నంబరును సంప్రదించాలని కోరారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**మదనపల్లెక్రైం, ఆగస్టు 1 ప్రభాతవార్త :**

అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మంగళవారం తాలూకా పోలీసులు సీజ్ చేశారు. మదనపల్లె మండలం బెంగుళూరురోడ్డులో రెండు ఇసుక ట్రాక్టర్లు వెలుతుండగా పోలీసులు దాడులు నిర్వహించారు. రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతి, పర్మిట్ లేకపోవడంతో సీజ్ చేసి స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు చెప్పారు. డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని వారు పేర్కొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత

**ఖాజీపేట ఆగస్టు 1, ప్రభాతవార్త**



ఖాజీపేట మండలంలో ఈ రోజు తెల్లవారుజామున పెన్నానది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, ట్రాక్టర్ డ్రైవర్లు ఓనర్ల పైన కేసు నమోదు చేశామని ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాను సహించబోమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ప్రసాద్‌రెడ్డిని పరామర్శించిన మండిపల్లి

**రామాపురం ఆగస్టు 1, ప్రభాతవార్త**



మండలం లోని రాచపల్లి పంచాయతీ గంగనేరు క్వార్టర్స్‌లో ప్రసాద్ రెడ్డి అనా రోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంగళ వారం రాయచోటి టిడిపి నాయకుడు మండపల్లి రాం ప్రసాద్ రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యు లకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి, రాంబసిరెడ్డి, అబ్దుల్ మజీద్, నాగేందర్ రెడ్డి, రమణారావు, రవీంద్రారెడ్డి, చాన్ బాషా, మండల తెలుగు యువత సెక్రటరీ షేక్ ఖాసిం పీరా, సబ్జార్ భాష, చిన్నప్ప, యువరాజు, పలవల శివారెడ్డి, చంద్రమోహన్ పాల్గొన్నారు

# దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

## కలెక్టర్ గిరిషా పిఎస్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి ఆగస్టు 1, ప్రభాతవార్త**



దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. మంగళ వారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ, అన్నమయ్య రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం వికలాంగుల ఆసరా కార్యక్రమంలో దివ్యాంగులకు ట్రై సైకిల్స్, త్రీ వీలర్ మోటార్ వెహికల్స్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ ను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, ప్రభుత్వ విప్ శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, డిఆర్ ఓ సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్హత ఉన్న వాళ్ళందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. దివ్యాంగులకు విలువైన వాహనాలను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. దాదాపు 100 మందికి దివ్యాంగులకు ట్రై సైకిల్స్, త్రీ వీలర్ మోటార్ వెహికల్స్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ వివిధ రకాల పరికరాలను అందజేశామన్నారు. త్రీ వీలర్ మోటరైజ్డ్ వెహికల్స్ సుమారు రూ. 45,000లు విలువ చేసేవి పంపిణీ చేశామన్నారు. దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఒక సంస్థతో మాట్లాడి ఎంతమంది అర్హత ఉంటే అంతమందికి దివ్యాంగులకు పరికరాలు అందజేయాలని ప్రోత్స హించడంతో, అందుకు కలెక్టర్ మ్యాచింగ్ చేయడంతో ఈరోజు 100 మందికి వివిధ రకాల పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌భాష, డిఆర్ ఓ సత్యనారాయణ, అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కిషోర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

## జిల్లా ఇన్‌చార్జి కేఎన్ రాజు మాదిగ



**కేవి.పల్లె,ఆగస్టు 01 ప్రభాతవార్తః**

ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకై ఎమ్మార్పీయస్, ఎంఎస్పీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో హైదరాబాదు విశ్వరూప మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీయస్ ఎంఎస్పీ ఇన్‌చార్జి కెఎన్ రాజు మాదిగ పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ కేవలం ఒక్క ఎస్సీ వర్గీకరణ సాధనకోసమే చేసే ఉద్యమం కాకుండా రాష్ట్రంలోని సబ్బండు జాతి అణగారిన వర్గాల భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని ఎంఎస్పీ పార్టీని నిర్మించి రాష్ట్రంలో బలమైన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ, స్ఫూర్తిదాత, పెన్షన్లు, ఆకలి కేకలు పాదయాత్ర ఎస్సీ , ఎస్టీ ప్రమోషన్ల రిజర్వేషన్లు సాధించిన ఘనత ఉద్యమనేత మంద కృష్ణ మాదిగకే ఆఘనత దక్కుతుందని తెలిపారు. ఈసమావేశంలో వెంకటాచలపతి మాదిగ, ఆనంద మాదిగ, విశ్వనాద, ఆంజినేయులు మాదిగ, గురవయ్య మాదిగ, వంగిమళ్ల శ్రీనివాసులు, శ్రీరాములు, భాస్కర్ మాదిగ, వీరాంజనేయులు, హేమంత కుమార్, గండికోట రెడ్డికుమార్, తూపల్లె గ్రామ ప్రజలు ఆంజినేయులు మాదిగ, నాగార్జున మాదిగ, నాగేం ద్రమాదిగ, బోగేష్ మాదిగ, నాగమణి మాదిగ, దశరది మాదిగ, గణేష మాదిగ, లక్ష్మయ్య మాదిగ, గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా అన్నదానం

**ప్రొద్దుటూరు ఆగస్టు 1, ప్రభాతవార్త**



రాష్ట్ర సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ ఆలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ బైపాస్ సమీపం లోని చిన్నమ్మ పెద్దమ్మతల్లి చెట్టు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి పేద ప్రజల ఆకలి తీర్చాలంటే అన్నదానమే సరైన మార్గమని ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కమ్మని రుచికరమైన భోజనాన్ని ఆరగించి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మురబోయిన శ్రీనివాసులు యాదవ్ ప్రసాద్ సీతంపల్లి రమణ నల్లం రవిశంకర్ యేసునాథరెడ్డి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# లేని కందిపప్పు ఇచ్చినట్లు చూపిస్తున్న వైనం

**మైదుకూరు ఆగస్టు 1, ప్రభాతవార్త**

మైదుకూరు మునిసిపాలిటీ 10వ వార్డ్ లోని సర్వాయపల్లిలో బియ్యం పంపిణీలో కేజీ కందిపప్పు ఇస్తున్నట్లు ఆప్షన్ కొడుతూ కందిపప్పు పంచడం లేదని, కందిపప్పు ఇవ్వనప్పుడు ఇచ్చినట్లు అప్షన్ కొట్టడం ఎందుకని ప్రజలు అడిగితే స్టాక్ రాలేదని చెపుతున్నారని ఆప్షన్ లో కందిపప్పు పంచుతున్నట్లు మిషిన్ లో చూపించడం ధారణమని దయచేసి అధికారులు ఇప్పటికైనా మిషన్ లో ఏమి ఇస్తే వాటినే ఎంటర్ చేసేవిధంగా చూడాలని కోరారు.

**విఆర్ఓ వివరణ :**

కంది పప్పు స్టాక్ లేకపోవడం వలన రాలేదని మిషన్లో అప్షన్ కొట్టడం పొరపాటేనని అన్నారు. విచారించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి అలా అలజరగకుండా చూసుకుంటామని అన్నారు.

# కమిషనర్‌ను బదిలీ చేయాలనుకోవడం దుర్మార్గం

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



కడప కార్పొరేషన్ కమిషనర్‌ను కొంత మంది కార్పొరేటర్లు బదిలీ చేయించాలనే కుట్ర జరుగుతోందని దీన్ని వ్యతిరేకిస్తు న్నామని రాయలసీమ ప్రజా సంఘాల జేఏసీ నాయకులు కలెక్టరును కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించి కోరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరాన్ని మురికి కూపం నుంచి సుందరీకరణ దిశగా చేస్తు, అక్రమ నిర్మాణాలను తొలగిస్తు పని చేస్తున్న కమిషనర్‌ను అన్యాయంగా బదిలీ చేయించే కుట్ర చేస్తున్నారన్నారు. కావునా దయ ఉంచి బదిలీ కుట్రను నిలుపుదల చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ అవ్వారు మల్లికార్జున, సమన్వయకర్త సంగటి మనోహర్, కన్వీనర్ జేవీ రమణ పాల్గొన్నారు.

# మండల డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



వల్లూరు మండలంలో మంగళవారం మండల డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రాఘ వరెడ్డి పాల్గొని పాఠశాలలో విద్యార్థుల భద్రతను వివరించి దానికి తగిన చర్యలు మండల కమిటటీ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఈవోలు స్కూలు సేఫ్టీ మానిటరింగ్ ఆఫీసర్ రమేష్‌బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలి

## ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన బదిలీలు, రీఅపో ర్మెంట్ వల్ల రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న 60000 మంది ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్య క్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మంగళ వారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు లేఖ రాశారు. వేలాది ఉపాధ్యాయులు రెండు నెలలుగా వేతనాలు లేకుండా ఇబ్బంది పడుతున్నారని తొలుత డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్‌తో ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడారు. దీనిపై ఆయన స్పందిస్తూ విద్యాశాఖ నుంచి సంబంధిత వివరాలు అందిన వెంటనే మంజూరు చేయిస్తామని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ చెప్పారు. ఈ విషయమై వేతనాలు అంద ని ఉపాధ్యాయుల వివరాలను ట్రెజరీ శాఖకు పంపివీలైనంత త్వరగా వేత నాలు అందేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కమిషనర్ కు ఒంటేరు శ్రీని వాసులరెడ్డి లేఖ రాశారు. వీటితోపాటు ఇటీవల పదోన్నతులపై వచ్చిన ప్రధానో పాధ్యాయులకు డీడీవో అధికారాలు బదిలీ చేయడంలో ఏర్పడుతున్న ఆల స్యాన్ని కూడా నివారించే ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు.

# 5 టన్నులు ఫాస్ఫేట్ మంజూరు

**రామాపురం ఆగస్టు 1, ప్రభాతవార్త**



రామాపురం మండలానికి 5 టన్నుల 14- 35- 14. నెంబర్ గల పాస్పెట్ మంజూరు అయినట్లు ఏవో నాగమణి తెలిపారు. 14- 35- 14 నెంబర్ గల పాస్పెట్ అవసరమైన రైతులు వీటిని కొనుగోలు చేసుకోవాల్సిందిగా ఆమె చెప్పారు. 50 కేజీలు బస్తారూ 1496-00 రూపాయలు విలువ అవుతుందని ఆమె తెలిపారు .అవసరమైన అవసరమైన రైతులు వచ్చి పాస్పేట్ తీసుకు వెళ్లాలని కోరారు.

# బోధా సాఫ్ట్‌వేర్ వర్కుషాప్ నిర్వహణ

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త**




స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, యోగి వేమన యూనివర్సిటీ ప్రొద్దుటూరు నందు బోధా సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే రెండు రోజుల పాటు కాంపిటీటివ్ కోడ్ పైన వర్క్ షాపు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సి నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగావకాశాలు చాలా ఉన్నాయి కానీ నైపుణ్యం కొరవడినది అన్నారు. ఈ వర్క్ షాపు ద్వారా విద్యార్థిని విద్యార్థులందరూ కోడింగ్ స్కిల్స్ మెరుగుపరుచుకొని బహుళజాతి కంపెనీలో ఉద్యోగాలు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ అధికారి ఎన్ హరి నాధరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాపులు భవిష్యత్తులో మరిన్ని నిర్వ హిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆచార్య కెవి రమణయ్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# తల్లిపాటు అమృతంతో సమానం

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 1,ప్రభాతవార్త**

సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం నందు మంగళ వారం తల్లిపాల వారోత్సవాల అవగా హన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్వో ఇన్చార్జీ డాక్టర్ బద్వేల్ శివప్రసాద్ రెడ్డి పాల్గొని తల్లిపాలు అమృతంతో సమానం అన్నారు. తల్లిపాల విశిష్టతను అవగాహన కల్పించి, తల్లి బిడ్డకు పాలు ఇవ్వడంవల్ల తల్లిబిడ్డకు మధ్య అనుబంధం పెరుగు తుందన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల అందం పోతుందని అను కోవడం అపోహన్నారు. తల్లి పాలు ఇవ్వడంవల్ల రొమ్ము క్యాన్సర్ వంటి జబ్బులు రావన్నారు. అనంతరం ఓఎంఆర్ కాలనీ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిర్డ్ సొసైటీ అధ్యక్షులు ఎంవి సుబ్బా రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోకటేశ్వర్లు, రాజరత్నం, టీబీ సిబ్బంది, హెల్త్,సెక్రటరీలు పాల్గొన్నారు.

# వైవీయూ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఎటువంటి నోటిఫికేషన్ విడుదల చేయకుండానే ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డిని అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అక్రమ నియామకం యోవేవి వీసీ చింతా సుదాకర్, పాలక మండలి సభ్యులు కలిసి అక్రమ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఈసీ సురేంద్రనాథ్ రెడ్డిని నియమించాలని ఆ నియామ కాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాల్లో పీజీలు, పీహెచ్‌డీలు, తదితర కోర్సులు పూర్తి చేసఉకొని అసిస్టెంట్ ప్రొఫెసర్ కోసం చాలా మంది నిరుద్యోగులు ఎదురు చూస్తుంటే వైవీయూ వీసీ సుధాకర్ మరియు పాలక మండలి సభ్యులు కలిసి యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి నోటిఫికేషన్, రోస్టర్ పద్ధతి లేకుండా అన్ని నిబంధనలను తుంగలో తొక్కి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డిని నియమించారని ఇది రాజ్యాంగ ఉల్లంఘన అని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా స్పందిస్తూ ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డి అక్రమ నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు భరత్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు సురేష్ నాయక్, డీవైఎఫ్ఐ నగర అధ్యక్షుడు షాకీర్ హుసేన్, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు టి.ప్రశాంత్, పీఎస్‌యూ జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఏఐఎస్‌బీ నగర కార్యదర్శి వినోద్, నిరుద్యోగ విద్యార్థి యువజన నాయకులు సాత్విక్, కేశవ, శ్రీనాథ్, గౌస్, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించాలి

**దువ్వూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇచ్చి దాని ప్రాముఖ్యతను గుర్తించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సౌజన్య, వర లక్ష్మీ అన్నారు. మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్స వాల సందర్భంగా చింతకుంట, మనేరాంపల్లె గ్రామాల్లో గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల అనేక సమస్యలు దూరమవుతాయని బిడ్డ మంచి పౌష్టికాహారంతో పెరగడం వల్ల వ్యాధులు రావన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉన్నంత కాలం బిడ్డకు పాలివ్వాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తల్లిపాల వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలిం తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 7న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరులో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను పురస్కరించుకొని లోగో మస్కట్ పోటీలు నిర్వహించ`నున్నట్లు స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సాయిగ్రేస్ తెలిపారు. 2023 ఆగస్టు నెల 7వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.20వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## టిడిపితోనే ప్రజల భవిష్యత్తుకు భరోసా

### టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజల భవిష్యతుకు భరోసా టీడీపీ తోనే సాధ్యమని టిడపి ఇన్చార్జ్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని 14వ వార్డులో భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మహానాడు లో ప్రకటించిన మ్యానిఫెస్టో చేయూత నిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుజేస్తామన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన అన్యాయాలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వస్తోందన్నారు. వార్డు ప్రజలకు పార్టీ ముందస్తు మానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంచారు.కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి,మస్తాన్ గోలే, మాజీ కౌన్సిలర్ టప్పా భాష, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, రాజుపాలెం మండల కన్వీనర్ ధని రెడ్డి విశ్వనాధ్ రెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, రాష్ట్ర కార్యదర్శి పొందూరు రాజేష్ నాయుడు, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు తమటం భరత్ కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## పులివెందుల సభను జయప్రదం చేయాలి

జమ్మలమడుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త:

సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసంపై యుద్ధ భేరికి తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కొండాపురం గ్రామ శివారులో ఉన్న గండికోట లిఫ్ట్ మరియు సీబీఆర్ లిఫ్ట్‌ను సందర్శించి పులివెందులలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి కోరారు. బుధవారం ఉదయం 9.30 నిమిషాలకు జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో మోరగుడి మూడు రోడ్లు, రామిరెడ్డిపల్లి మోటు, పెద్దపసుపుల మోటు, పాత బస్టాండు, సాయిబాబా గుడి మీదుగా ముద్దనూరు, కొండాపురం, పులివెందులలో జరిగే బహిరంగ సభకు చేరుకుంటారని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, దేవగుడి అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలన్నారు.

## విద్యార్థి మృతిపై విచారణ

వీరపునాయునిపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త :

వీరపునాయునిపల్లెలోని బీసీ హాస్టల్‌లో చరణ్ అనే విద్యార్థి మృతిచెందడం పట్ల బీసీ వెల్ఫేర్ ఉప సంచాలకులు శ్రీధర్‌రెడ్డి మంగళవారం వసతిగృహాన్ని సందర్శించి విచారణ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని తోటి విద్యార్థులను విచారణ చేసి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు. అలాగే వార్డన్‌ను కూడా విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అదే విధంగా మృతిచెందిన బాలుడిని మొదట పరిశీలించిన స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ స్టేట్‌మెంట్‌ను కూడా ఆయన రికార్డుచేశారు. కొన్ని రోజుల క్రితం మృతిచెందిన విద్యార్థి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకున్నట్లు తెలిసి అక్కడికి కూడా వెళ్లి రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. బీసీ వెల్ఫేర్ అధికారి నాగేంద్రప్రసాద్, వార్డన్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

### చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

### - అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు



తప్పిపోయిన అమృతను తల్లిదండ్రులకు అప్పగించిన దృశ్యం.

బద్వేలు అర్బన్, ఆగష్టు 01 ప్రభాతవార్త :

చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కర్నూలు జిల్లాలో 16 సంవత్సరాల అమృత అనే బాలిక ఇంటి నుండి తల్లిదండ్రులకు చెప్పకుండా బయటికి వెళ్ళిపోయిన సంఘటన చోటుచేసుకుంది. బాలిక ఆచూకీని సిఐ వెంకటేశ్వర్లు చాకచక్యంగా చేదించారు. బద్వేలు ఆర్టీసి బస్టాండ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న బాలికను నైట్ బీట్ పోలీసులు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది సుబ్బరాయుడు, ఓబులేసు, కోటేశ్వరయ్య, వెంకటరామయ్య, హెచ్‌జి రంగనాయకులు విచారించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి బాలిక అమృతను అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులకు అప్పచెప్పారు. అనంతరం అమృత తల్లిదండ్రులు సిఐ వెంకటేశ్వర్లు మరియు పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు క్షణికావేశాలలో ఇంటి నుండి గానీ, పాఠశాల నుండి గానీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మందలించినపుడు ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్ళి ఇటు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయకూడదన్నారు. చిన్నారుల పట్ల తల్లిదండ్రులుగానీ, పాఠశాల యాజమాన్యంగానీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిస్ అయిన అమృత ఆచూకీని కనుగొన్న పోలీసు సిబ్బందిని ఏఎస్ఐ వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పోలీసు సిబ్బంది అభినందించారు.

## వెంకటరమణ సేవలు అమూల్యం

పీలేరు, ఆగస్టు 01

ప్రభాతవార్తః



సప్తగిరి గ్రామీణ బ్యాంకులో మేనేజరు స్కేల్-2 గా పనిచేస్తున్న వెంకటరమణ సేవలు అమూల్యమని బ్యాంకుమేనేజరు సందీప్ కుమార్‌రెడ్డి అన్నారు. వెంకటరమణ పదవీవిరమణ సందర్భంగా మంగళవారం బ్యాంకు ఆవరణలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ దంపతులను బ్యాంకు సిబ్బంది శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగాసన్మానించారు. బ్యాంకు మేనేజరు మాట్లాడుతూ వెంకటరమణ వివిధ హోదాల్లో పనిచేస్తూ నిజాయితీగా విధులు నిర్వహించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో చింతపర్తి, ముదివేటు, తరిగొండ, నిమ్మనపల్లె సప్తగిరి బ్యాంకు మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది నాయకులు చింతల ఆనందరెడ్డి, ఉప సర్పంచి కేశవరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌ఒల ప్రమోషన్లకు రాష్ట్ర డైరెక్టర్ హామీ



రాష్ట్ర డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పిల్లి పిచ్చయ్య

రాజంపేట అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

కరోనా సమయంలో పెండింగ్ పడిన సిహెచ్‌ఒల గ్రేడ్-1, గ్రేడ్-2 ప్రమోషన్ల విషయం పరిష్కరించేందుకు రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రామిరెడ్డి హామి ఇచ్చినట్లు సిహెచ్‌ఒల రాష్ట్ర అసోసియేషన్ సలహాదారులు పిల్లి పిచ్చయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో డైరెక్టర్‌ను కలిసి ప్రమోషన్ల విషయాన్ని వివరించినట్లు తెలిపారు. వినతిపత్రాన్ని పరిశీలించిన రాష్ట్ర డైరెక్టర్ 10 రోజుల్లో 4 జోన్ల రీజనల్ డైరెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



అన్నదాన కార్యక్రమం చేస్తున్న దృశ్యం

నందలూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త

నందలూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కానకుర్తి నారాయణ 2వ వర్ధంతి సదర్భంగా వారి శ్రీమతి వెంకటమ్మ, కుటుంబ సభ్యులు వితరణతో నాగిరెడ్డిపల్లె పంచాయతి సర్కిల్లో మంగళవారం మధ్యాహ్నం పేదలకు అన్నదానం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా పలుమార్లు పేదలకు అన్నదానం చేస్తున్న విషయాన్ని గమనించి నా భర్త వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలని నిర్ణయించుకుని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో విరివిగా పేదలు పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ శ్యామనబోయిన గురుప్రసాద్, వాకర్స్‌క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము, లయన్స్ కుర్రా మణియాదవ్, కానకుర్తి వెంకటయ్య, జంగంశెట్టి హరిప్రసాద్, పుత్తా వెంకటేశ్, సుబ్బయ్య, ఆనాల మధు, మేస్త్రి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 90శాతం మేనిఫెస్టో అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే

### ఏపి ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు




ప్రొద్దుటూరు ఆగస్టు 1, ప్రభాతవార్త

దేశ చరిత్ర లో ఎన్నికల సమయం లో రూపొందించిన మేనిఫెస్టోను 90 శాతం అమలు చేసిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఏపీ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. అవర్ స్టేట్ అవర్ లీడర్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో సుపరిపాలన దిశగా రూపాంతరం చెందుతున్న ఆంధ్ర ప్రదేశ్ పై మేధావుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు మేలు చేయడమే సుపరిపాలన అని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో జరిగిన మేళ్లను గుర్తించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు మధ్య పోరాటం సాగుతుందని పేదల తరపున జగన్ నిలుస్తున్నా రని పేర్కొన్నారు. ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శాంతమూర్తి మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగాలంటే మానవత్వం విలువలు ఉన్న నాయకుడితోనే సాధ్యమని అలాంటి విలువలు కల వైఎస్ఆర్ కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోని పేదల ఆర్థిక అభివృద్ధి సాధ్యమైంది అన్నారు రాయలసీమ కన్వీనర్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఏ విధంగా మంచి జరుగుతుందో ఆ దిశగా ఆలోచన చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై నువ్వు మేధావుల అభిప్రాయాలు సేకరించారు నిరూపించాల్సిన అవసరం ఉందని మరికొందరు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తెలుగు భాష సభ్యులు తవ్వా వెంకటయ్య వ్యాఖ్యాత మహమ్మద్ భాష కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాషా కమల్ బాషా కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద తదితర మేధావులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు ఆర్టీసీ స్థలాలు అనుకూలం



సమావేశంలో మాట్లాడుతున్న రీజినల్ మేనేజరు రాము

పీలేరు, ఆగస్టు 01 ప్రభాతవార్త :

స్థానిక డిపో పరిధిలో డిపోమేనేజరు బండ్లకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులతో ముఖాముఖి కార్య క్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పీడీటీ బోర్డు డైరెక్టర్ రాజరెడ్డి, రీజినల్ మేనేజరు రాము హాజరై వ్యాపారస్తులు, విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు రోడ్డుకు దగ్గరలో గల ఖాళీస్థలం 4025 స్క్వేర్ యార్డ్సు గురించి అన్నమయ్య జిల్లా డీపీటీఓ గదుల డిపాజిట్ వివరాలు మరియు వేలంలో పాల్గొనడానికి నియమనిబంధనలు తెలిపారు. వ్యాపారస్తులు వారికి ఉన్న అనుమానాలను నివత్తి చేసుకున్నారు. ఈసమావేశంలో 15 మంది వ్యాపారస్తులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సప్లయి గోదాము ఆకస్మిక తనిఖీ

పీలేరు, ఆగస్టు 01 ప్రభాతవార్తః



పట్టణంలోని సివిల్ సప్లయి గోదామును రాయచోటి ఆర్డీఓ రంగస్వామి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీచేశారు. గోదాములో నిల్వ ఉన్న బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు స్టాకు రిజిస్టరులను ఆయన పరిశీలిం చారు. చౌకదుకాణాలకు సరఫరా చేసే వస్తువులు తూకాల్లో తేడా లేకుండా చూడాలని ఆదేశించారు. లబ్దిదారులకు పంపిణీ చేసే సరుకుల్లో ఎలాంటి పొర బాట్లు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీవో వెంట తహశీల్దారు దనుంజయులు, సీఎస్‌డీటీ నారాయణరెడ్డి, గోదాము డీటీ అనిత, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిర్బంధం



కడప వైద్యవిభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:

కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఎన్నో అవకతవకలకు అలవాటు పడ్డ ఈ కార్పొరేషన్ వ్యవస్థను బాగు చేయడానికి ఒక యువ ఐఏఎస్ ఆఫీసర్ కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వచ్చి కడప కార్పొరేషన్ పరిధిలో కొంత వరకైనా నిజాయితీగా అభివృద్ధి చేస్తుంటే అది కార్పొరేటర్లు ఓర్వలేక వీరి కమీషన్లకు, భూ కబ్జాలకు, మట్టి మాఫియాకు గండి పడుతుందని నిజాయితీ గల మున్సిపల్ కమిషనర్‌ను ట్రాన్స్ ఫర్ చేయించే కుట్ర జరుగుతోందని తెదేపా నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి కుట్రలు మానుకోవాలని టీడీపీ తరుపున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్, 47వ డివవిజన్ కొండ్రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల శ్రీనివాసులు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, కోయిలకుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వీఓఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



పెండ్లిమర్రి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని మండల సమాఖ్యలో వీఓఏలు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మంగళవారం మోడల్ మండలంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణమరాజు మరియు అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వసంత కుమారి హాజరయ్యారు. రామకృష్ణమరాజు మాట్లాడుతూ ప్రతి వీఓఏ ప్రకృతి వ్యవసాయం చేయాలని ప్రతి మహిళా రైతులను ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ఏటీఎం మోడల్‌పై వసంతకుమారి మాట్లాడుతూ నిరంతరం ఆదాయం పొందే విధంగా మహిళా రైతులతో ఏటీఎం మోడల్‌ను ప్రోత్సహించాలన్నారు. ఏపీఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి నుంచి ప్రతి గ్రామ సమాఖ్యలోని మహిళా సభ్యులకు చెప్పి ప్రకృతి వ్యవసాయం చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, సీసీలు మరియు మాస్టర్ ట్రైనర్లు గంగిరెడ్డి, యూనియన్ ఇన్‌ఛార్జిలు, ఐసీఆర్‌పీలు, పీఆర్‌పీ, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## బట్టీ చదువులు కాదు... ప్రయోగాత్మక విద్య అవసరం



పాఠశాలలో ఫ్రూట్స్ డే నిర్వహిస్తున్న దృశ్యం

పుల్లంపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త

విద్యార్థుల్లో పరిశీలనాత్మక శక్తి పెంపొందించాలని పుల్లంపేట ప్రత్యూష పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందన్‌బాబు అన్నారు. మంగళవారం ఫ్రూట్స్ డే సందర భంగా ఆ పాఠశాలలో పలురకాల పండ్లను ప్రదర్శించి విద్యార్థులకు ఆయన అవగాహన కలి ్పంచారు. విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని పెంపొందించడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా బట్టీ చదువులకు అలవాటు కాకుండా ప్రయోగాత్మక విద్యను అందించేందుకు తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు

## ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు

వాల్మీకిపురం, ఆగస్టు 01 ప్రభాతవార్తః

ప్రతి తల్లి బిడ్డ పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలను పట్టించాలని స్థానిక సీడీపీఓ భారతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని స్థానిక ఇందిరమ్మ కాలనీ ప్రాంతంలో తల్లిపాలపై అవగాహన సదస్సుతో పాటు ర్యాలీ నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి సీడీపీఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలను పట్టించాలని బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. ఆరుమాసాలు పూర్తి అయిన తరువాత అనుబంధ ఆహారం బిడ్డకు మొదలు పెట్టాలన్నారు. నుబంధ ఆహారం ఇస్తూనే తల్లిపాలను రెండేళ్ల పాటు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో అంగనవాడీ సిబ్బంది శారద, మానస తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే షాజహన్‌బాషా



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 4న మదనపల్లెలో చేపట్టే కార్యక్రమాన్ని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టుల పరిశీలన నిమిత్తం విచ్చేస్తున్న చంద్రబాబునాయుడుకు టిడిపి నాయకులు ఘనస్వాగతం పలకాలన్నారు. ప్రధానంగా పట్టణ సమీపంలోని చిప్పిలి, గుంటివారిపల్లె వద్ద అర్ధాంతరంగా ఆగిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణ పనులు పరిశీలిస్తారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు సోఆప్ శీన, నాదేళ్ళ శివ, నవన్‌చౌదరి, బాలుస్వామి, శంకర్‌నాయుడు, షంషీర్, నాగూర్‌వల్లి, రఘుపతినాయుడు, మాజీ కౌన్సిలర్ సుమంత్, రాజేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలే టిడిపికి విజయబాట

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి, ఆగస్టు 01 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. రాయచోటి పట్టణం కే.రామాపురంలో మంగళవారం రాష్ట్రానికి చంద్రబాబు గ్యారెంటీ, బాదుడే బాదుడు, కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కింద నుంచి పై వరకు అవినీతి రాజ్యమేలుతుందని ప్రజల బాధలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని చెప్పారు ఏ పని కావాలన్నా ప్రజలు ముడుపులు చెల్లించుకోవలసిన దుస్థితి నెలకొందన్నారు రైతులు ఆర్థికంగా నష్టపోయారని చెప్పారు రైతుల సంక్షేమం కోసం మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి నాలుగు వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి వాగ్దానం చేశారని గుర్తు చేశారు అయితే నేడు అవేమీ ఏర్పాటు చేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. మళ్లీ పాలనను సక్రమమైన మార్గంలో నడిపించాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి యూనిట్ ఇంచార్జ్ ఈశ్వరయ్య సుధాకర్ ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి మాజీ సభ్యుడు ఎస్.కె హుస్సేన్ రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజ్ కార్యదర్శి కొట్టే చలపతి అతావుల్లా మస్తాన్ సత్య రెడ్డి ఆకుల ఈశ్వరయ్య రామకృష్ణ సయ్యద్ ఖాన్ అఫ్జల్ ఫరూక్ పజిల్ నసీరుద్దీన్ దేవానంద రెడ్డి సుధీర్ శివారెడ్డి ముబారక్ ఇస్మాయిల్ జమిల్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలను పాటించాలి: బొబ్బిలిరాయుడు



తహసిల్దార్‌కువినతి ప త్రం ఇస్తున్న నాయకులు

ఒంటిమిట్ట, ఆగస్టు1, ప్రభాతవార్త:

కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలను పాటించాలని మండల టిడిపి ప్రదానకార్యదర్శి బొబ్బిలిరాయుడు తెలిపారు. ఆయన స్దానిక తహసిల్దార్ మాదవిలతకు వినత పత్ర ంఆందజేశారు. మండలంలో 32 బూతులగాను 32 మంది బిఎల్ఓ వున్నరని వారు వారి బాద్యతను సక్రమంగా నిర్వహించడం లేదు,చనిపోయిన వారిని తీసివేయాలి, ఊరిలో లేని వారిని ఆలాగే డబుల్ ఓటర్స్‌ను వీరి ఆందరిని తోలగించాలన్నారు. ఇంతకు ముందు ఆదికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిదన్నారు. మండలంలో ఆన్ని బూతుల్లో ఇంటింటికి తిరిగి ఈ కార్యక్రమాన్ని ఇంతవరకు మొదలు పెట్టలేదాన్నరు.ఈ విషయం పై మండల టిడిపి తరుపున ఎన్నికల కమిషన్‌ను రెండు రోజుల్లో కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెదుగుల హరిప్రసాద్,ఆలూరువెంకటసుబ్బయ్య తదితరులు పాల్గోన్నారు.

## హెల్త్ సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తా

### - డైరెక్టర్ రియాజ్ అహ్మద్ ఖాన్



కలికిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

మండలంలోని మహల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డైరెక్టర్ కె.రియాజ్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం మహల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డైరెక్టర్లు రియాజ్ అహ్మద్ ఖాన్, సర్దార్‌ఖాన్, సభ్యురాలు స్వర్ణలతలు హాజరయ్యారు. సమావేశంలో ఆసుపత్రిలో వైద్యాధికారులున్నప్పటికీ ఆసుపత్రిలో పరికరాలు లేకపోవడంతో గర్భవతులకు, బాలింతలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించలేకపోతున్నామని వైద్యాధికారులు డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో స్పందించి డైరెక్టర్ రియాజ్ అహ్మద్‌ఖాన్ ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం వైద్యాధికారులు డైరెక్టర్ రియాజ్ అహ్మద్ ఖాన్‌ను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.